బీఆర్ఎస్‌కు మరో షాక్

కాంగ్రెస్ పార్టీలో చేరిన పీఏసీఎస్ డైరెక్టర్ గొర్ల రాజన్న

సిరికొండ మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కు గుడ్ బై

ఆదిలాబాద్ మహా : సిరికొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పిఏసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజన్నతో పాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని విడి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు .బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని ఆడే గజేందర్ తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కురం సత్యవతి కోటేష్, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి,మాజి జడ్పీటీసీ చంద్రకళ రఘురామ్, ఏయంసీ డైరెక్టర్ లు జగన్, ప్రకాష్, ఆనంద్ రావు, మాధవ్ పటేల్ కంచం లక్ష్మన్, బోథ్ బ్లాక్ ఆత్మ డైరెక్టర్ స్వామి, బోథ్ మాజీ ఎంపీటీసీ మహేందర్,పట్టణ అధ్యక్షులు జెల్ల సతీష్ ఇమామ్,బొడ్డు నవీన్, బొడ్డు దత్తు,మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, రషీద్,సదానందం,గురుమూర్తి, ప్రకాష్ పటేల్, గుణవంత్, బదు పటేల్, పండు పటేల్, రమేష్, ఆఫిస్, ఎల్లయ్య, మంగ గంగులు, యువ నాయకులు సద్దాం, అశోక్ తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తూర్పు కాంగ్రెస్‌లో ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో సంబరాలు

పాల్గొన్న కార్పోరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నేతలు

వరంగల్ మహా; వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో అనితర సాధ్యమైన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు గాను వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నాయకులు కార్యకర్తల తో కలిసి వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జంక్షన్ వద్ద టపాసులు పేల్చి కాంగ్రెస్ నేతలు, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు మిఠాయి తినిపించి స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, దామెర సర్వేశం బిల్లా శ్రీకాంత్ , జన్ను రవి, జన్ను అరుణ్, ధూపం సంపత్, కరాటే ప్రభాకర్, ఏ సదానందం, వరంగల్ యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, మహిళా నాయకురాలు, తూర్పు అధ్యక్షులు ఎండి సలీం,కుసుమ వరుణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంట్ల రాజు, ఎల్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులలో కళా ప్రదర్శనను వెలికి తీసేందుకు కాలా ఉత్సవ్

మండల విద్యాధికారి శ్రీదేవి

కాటారం, మహా : పాఠశాలలో విద్యార్థుల లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం కాలా ఉత్సవ్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని కాతారం మండల విద్యాధికారి శ్రీదేవి అన్నారు సోమవారం కాటారం జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో, ఎన్సిఈఆర్టి సమన్వయంతో, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ZPHS కాటారం లో కాలా ఉత్సవ్ 2025 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయి విద్యార్థుల దృశ్యకళలు, ప్రదర్శన కళలు, సాహిత్యకళలు వంటి విభాగాలలో ప్రతిభను వెలికి తీయడం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అతిథులు మాట్లాడుతూ,కాలా ఉత్సవ్ ద్వారా విద్యార్థుల సృజనాత్మకతతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుంది. ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయికి చాటుకోవచ్చు అన్నారు. ఈ పోటీల విజేతలు జిల్లాలో జరిగే కాలా ఉత్సవ్ లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు చిత్రలేఖనం, శిల్పకళ, నృత్యం, సంగీతం, నాటకం, జానపద కళలు వంటి రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. కాటారం, ధన్వాడ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సోమలింగం, సునీల్, టీచర్లు సతీష్ , రాజునాయక్, గండు రాజబాబు, సుదర్శన్ ,నరివేద్ది సత్యం పాల్గొన్నారు. కాళా ఉత్సవ్ పోటీలకు న్యాయనిర్ణేతలు గా గౌరోజు సంతోష్,రామిల్ల రాకేష్ ,పుల్లూరు మహేశ్వరవు, రజనీకాంత్ వ్యవహరించారు.

అన్నప్రసాద వితరణ అభినందనీయం

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

హన్మకొండ మహా; వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు అభినందనీయమని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. నక్కల గుట్టసర్కిల్ కార్యాలయం లో హన్మకొండ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయకుని వద్ద కమిషనర్ చే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రు రమేష్, ఆదిల్ ఖాజా పాషా, గొలుసుల సంపత్, దేవేందర్, తోట రాజేష్ తో పాటు ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు కార్తీక్ రెడ్డి సారంగం, ఏ ఈ లు, తదితరులు, పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలి - సిపిఎం

ఆదిలాబాద్ మహా : భీంపూర్ మండలం పిప్పల్ కోటి రిజర్వాయర్ భూనిర్వాసిత రైతులకు నష్టపరిహారం రెట్టింపు చేసి వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు .భూనిర్వాసిత రైతులతో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ,యేడేండ్ల క్రిందట ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇప్పటి వరకు చెల్లించక పోవడం అన్యాయం ఎన్నారు . ఆరోజు నిర్ణయించిన ధర ఎకరాకు ఎనిమిది లక్షలు అన్నారు. ప్రస్తుతం భూమివిలువ రెట్టింపు అయినందున నష్టపరిహారం రెట్టింపు చేయాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లోనే రైతుల నష్టపరికరంకు సంబందించిన బడ్జెట్ ను విడుదల చేయాలన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో రైతుల నష్టపరిహారం గురించి ప్రస్తావించాలని తద్వారా రైతులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.. రైతు నసీరుద్దీన్ మాట్లాడుతూ భూములు దున్నుకోలేక అమ్ముకోలేక అవస్థలు పడుతున్నామని పిల్లల పెళ్లిళ్లు చేయాలన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు . అనేక మంది రైతులు అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు . అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను కలసి వినతిపత్రం అందించారు .రిజర్వాయర్ భూములను సందర్శించాలని కోరారు . కలెక్టర్ సానుకూలంగా స్పందించారు . ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ ,జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .మంజుల ,గ్రామ కార్యదర్శి ధొనిపెల్లి స్వామి , నాయకులు లింగాల చిన్నన్న ,గంగాసాగర్ గ్రామ రైతులు ఆయిటి అశోక్ ,పెంటన్న ,మామిడి నారాయణ ,మొట్ట గంగయ్య తదితరులు పాల్గొన్నారు .

గ్రీవెన్స్ లో స్వీకరించిన వినతులను

త్వరగా పరిష్కరించాలి

వరంగల్ మహా; వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్వో విజయలక్ష్మి తో పాటు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి 120 దరఖాస్తులు రాగా అధిక సమస్యల పై వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ 58, జిడబ్ల్యూఎంసీ 29 రాగా మిగతా శాఖలకు 33 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో డి ఆర్డిఏ ఇంచార్జ్ పిడి రాంరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, సంక్షేమ శాఖ హాస్టల్ ఆర్సివో అపర్ణ, సంక్షేమ శాఖ అధికారి రాజమణి సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

పిక్ పాకెటింగ్ చేసిన మహిళ దొంగ అరెస్ట్

ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

హన్మకొండ మహా; హనుమకొండ బస్టాండ్ లో ములుగు జిల్లా గొల్లవాడ గ్రామానికి చెందిన మహిళ ప్రమీల చికిత్స కోసం హైదరాబాద్ వెళ్ళుటకు హనుమకొండ బస్టాండ్ కు వచ్చి, బస్సు ఎక్కుతుండగా రద్దీ సమయం చూసి ఆమె భుజానికి వేసుకున్న పర్సులో నుండి 75 వేల రూపాయలు ఒక గుర్తు తెలియని మహిళా దొంగిలించినట్టు గ్రహించి వెంటనే కేకలు వేయగా అక్కడే పెట్రోలింగ్ చేస్తున్న ఎస్సై కిషోర్, తోపాటు ఇంటర్ సెప్టార్ పోలీసులు వెంటనే బస్టాండ్ మొత్తం తనిఖీలు చేపట్టారు. కాగా ఓ మహిళ అనుమానాస్పదంగా పారిపోతుండగా, పట్టుకొని విచారించగా సదరు మహిళ మహారాష్ట్ర నాగపూర్ కు చెందిన సరిఫ బాయి సురేష్ మంకార్, ఆమె బ్యాగ్ ను తనిఖీ చేయగా అందులో దొంగిలించిన నగదు 75000/ రూపాయలు ఉన్నాయి. మహిళా దొంగలు పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఆమె పై గతంలో హైదరాబాదులో ఇదే తరహా దొంగతనం కేసు నమోదు అయినట్టు తెలిసింది. మహిళ ఫిర్యాదు మేరకు ఎస్సై కిషోర్ కేసు నమోదు చేసి ఆ మహిళ నిందితురాలని రిమాండ్ కు తరలించారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ బస్టాండ్లో ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు బస్సులో సీటు గురించి ఆలోచిస్తూ ఫోన్లు, పర్సుల తమ తెచ్చుకున్న విలువైన వస్తువుల పై దృష్టి సారించారని ఇలాంటి సమయంలో అదే అదునుగా భావించి దొంగలు బస్సు ఎక్కే క్రమంలో ప్రయాణికుల ఫోన్లు, పర్సు లను, దొంగలిస్తారని ప్రయాణికులు తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

సీపీయస్ వద్దు-ఓపీఎస్ ముద్దు

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ

ఆదిలాబాద్ మహా : ఎన్నికల సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులు సంద అశోక్ అన్నారు. సీపీఎస్ రద్దు చేయాలన్న డిమాండ్ తో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం విద్రోహ దినంగా పాటిస్తు పట్టణంలో ఆందోళన నిర్వహించారు. స్థానిక టీఎన్జీవోస్ భవనం నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేపట్టి ప్రధాన కూడళ్ల గుండా కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రధాన గేటు ఎదుట ధర్నా నిర్వహించి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అశోక్ మాట్లాడుతూ... 1 సెప్టెంబర్ 2004 లో సీపీఎస్ ను అమలు చేస్తు ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఆ రోజును ఉద్యోగ ఉపాధ్యయులు విద్రోహ దినంగా పాటిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు నూతన పెన్షన్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు జేఏసీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు నవీన్, అరుణ్, శివకుమార్, రవీందర్, శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వైభవంగా సాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు

వరంగల్ మహా; వరంగల్ మహా నగరంలో వాడవాడలా ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వాహకులు ప్రత్యేక పూజలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా దాతల సహకారంతో ప్రతి మండపం వద్ద ఏర్పాటు చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమాలు ఎందరో ఆకలిని తీరుస్తున్నాయి. ఈ సందర్భంగా నగరంలోని 14వ డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్నేహ సేవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై గణపతికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముడుసు నరసింహ, గంధ్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, కొత్తకొండ రాజు స్నేహ సేవ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి, అధ్యక్షుడు భావండ్లపల్లి కిరణ్ కుమార్, ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేశాయిపేట రోడ్డు 80 ఫీట్ రోడ్డు దగ్గర గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదానం కార్యక్రమాన్ని కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి తో కలిసి సంఘం అధ్యక్షుడు వేల్పుగొండ శ్రీనివాస్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్ల రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి చీర్ల దిలీప్ రెడ్డి, కోశాధికారి ఉపాధ్యాయ అనిల్ కుమార్, కార్యదర్శి దామర శేఖర్ సంఘం సభ్యుల తోపాటు సుమారు 1000 కి మంది పైగా భక్తులు పాల్గొన్నారు. అలాగే పోచమ్మ మైదాన్ దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమం 5వ రోజు 450 మంది భక్తులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం శాశ్వత అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, ఎం భాస్కర్ రెడ్డి, వర్తక సంఘం సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ పంపింగ్ సిస్టమ్స్ ఏర్పాటు

₹320 కోట్ల ఆర్డర్ గెలుచుకున్న సీఆర్ఐ పంప్స్

మహా, హైదరాబాద్: పునరుత్పాదక ఇంధన జల పరిష్కారాల్లో అగ్రగామి అయిన (సీఆర్ఐ) పంప్స్ విభాగం (సీఆర్ఐ) సోలార్ "మాగెల్ త్యాలా సౌర్ కృషి పంప్" పథకం కింద ₹320 కోట్ల విలువైన 3 HP, 5 HP, 7.5 HP సామర్థ్యాలతో కూడిన 10,714 ఆఫ్‌గ్రిడ్ డీసీ సోలార్ ఫోటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ డిజైన్, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషనింగ్ కోసం మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ ఎంప్యానెల్‌మెంట్ పొందింది. భారీ స్థాయి సోలార్ ప్రాజెక్టులను అత్యంత నాణ్యతతో సకాలంలో, సమర్థవంతంగా అమలు చేయడంలో సీఆర్ఐ సోలార్‌కు ఉన్న నిరూపిత నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటూ MSEDCL నిర్దేశించిన గడువు ప్రకారం ప్రాజెక్టు అమలు ప్రారంభమవుతుంది. కీలక మైలురాయి చేరుకున్న సందర్భంగా సీఆర్ఐ గ్రూప్ ఛైర్మన్ జి. సౌందరరాజన్ మాట్లాడుతూ, "MSEDCL నుంచి ₹320 కోట్ల రూపాయల విలువైన ఎంప్యానెల్‌మెంట్ అనేది కేవలం ఒక వ్యాపార విజయం మాత్రమే కాదు, ఇది భారతీయ రైతులకు శుభ్రమైన, విశ్వసనీయమైన, సుస్థిర జల పరిష్కారాలు అందించే సాధికారతలో ఒక కీలక అడుగు అన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, మహా : ప్రజావాణికి వస్తున్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు విచారణ జరిపి త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి పలువురు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయి కుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెడదను పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మండ రాయమల్లు, మండ శ్రీనివాస్ లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని దరఖాస్తు సమర్పించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ గతంలో తన నాయనమ్మ పట్టాదారుల నుండి సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేసిందని, ఇట్టి భూమికి సంబంధించి తమకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీలో కోరారు. బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తానకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉన్నప్పటికీ ఇప్పటివరకు లబ్ధి పొందలేదని దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన కుక్కల అనసూయ తానకు కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం సుద్దాల గ్రామానికి చెందిన రామగిరి కిష్టయ్య ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు వచ్చిందని, కానీ ఇల్లు మంజూరు కాలేదని, అనాథ అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని అయిన తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన దగ్గుల వేణు తమ భూమిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, జీవన ఆధారమైన భూమిని కోల్పోయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

వినాయక నిమజ్జనం ఏర్పాట్లకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మంచిర్యాల డిసిపి భాస్కర్

బెల్లంపల్లి, మహ : వినాయక ఉత్సవాలలో భాగంగా మండప నిర్వాహకులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకొని భక్తితో గణనాధుని పూజించారని నిమజ్జనం చేసేందుకు బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరు వును సిద్ధం చేసినట్లు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ తో పాటు మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ వెల్లడించారు.సోమవా రం రోజు క్షేత్రస్థాయిలో పోచమ్మ చెరు వు ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ మనోజ్ తో పాటు మంచిర్యాల డిసిపి ఎక్కడి భాస్కర్ లు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అనువైన ప్రాం తాలను ఎంపిక చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిమజ్జన సమయంలో క్రేన్లను మరియు గజ ఈత గాళ్ళ ను ఏర్పాటుచేయాలని సిబ్బంది కి సూచించారు. విగ్రహాలను నిమజ్జనం చేసేసమయంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ పురపాలక సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి దుర్ఘటన లకు తావివ్వకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భక్తులు మరియు మండపనిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను ఈనెల మూడు, నాలుగు, ఐదు తేదీలలో నిమజ్జనం చేసేందుకు ఎంపిక చేసుకోవాలని తద్వారా నిమజ్జన సమయంలో రద్దీ లేకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా విగ్రహాలు తరలి వెళ్లేందు కు ఒక మార్గాన్ని నిమజ్జనం అనంతరం తిరిగి వెళ్లేలా మరో మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని సిబ్బంది సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లం పల్లి ఏసీపి ఏ. రవికుమార్ బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ బెల్లంపల్లి తహసిల్దార్ ఎల్ కృష్ణ ,బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సిఐ హనోక్ తదితరులు పాల్గొన్నారు.

జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు

ఉద్యోగులకు అందిస్తున్నాం

మందమర్రి, మహా : జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు ఉద్యోగులకు అందిస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్-2 గోవర్ధన్ అన్నారు. సోమవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సికేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగు తున్నట్టు తెలిపారు. అలాగే కొత్తగా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని తీసుకువచ్చామని వెల్లడించారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని పేర్